TANUKU.
W. G. Dt. A. P.
Memorial Library

# స్త్రీ

-భావరాజు రాజ్యలక్ష్మి

"రాములమ్మా! సత్యంబాబుకి టైము అవుతోంది. తొందరగారా" మేడ మీద బాల్కనీలో నుండి కేక వేసింది సునీత.

"అయ్... వత్తున్నానమ్మా" అంటూ నెమ్మదిగా ఒక్కో అడుగు వేస్తూ సర్వెంట్ క్వార్టర్‌లో నుండి వచ్చింది రాములమ్మ.

సునీత మనసులో చికాకు పడింది. 'నిన్నటి నుండి ఇది మొహం గంటు పెట్టుకుని వుంది. అయినా దీనికేం మాయరోగం. నిన్నటి నుండి గూడ్స్ బండిలా చేస్తోంది ప్రతీ పనీ' అనుకుంటూ కేరేజి అందించింది సునీత.

సునీత భర్త దక్షిణామూర్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నాలుగు వందల గజాల స్థలంలో చుట్టూ బాగా స్థలం విడిచిపెట్టి మధ్యన ఇల్లు కట్టుకున్నాడు. డబుల్ బెడ్‌రూమ్, వంటిల్లూ, పెద్ద హాలు, హాలులో నుండే మేడ మీదకు మెట్లు. మేడమీద విశాలమైన గది.

ఎటాచ్‌డ్ బాత్రూం, రీడింగ్ రూమ్, క్రింద కాంపౌండ్‌లో కారు షెడ్డూ, ఓ చిన్న సర్వెంట్ క్వార్టరు.





## అదెంతసేపు

"ఇంటర్వ్యూ మధ్యలో చేయి తడిపితే మీకే ఈ ఉద్యోగం ఇస్తాను" అన్నాడు ఇంటర్వ్యూ అధికారి.

"ఓ అదెంతసేపు? ఇదిగో ఇప్పుడే నీళ్లు తెస్తాను" అమాయకంగా బయటకు వెళ్లాడు నిరుద్యోగి.

-ఎస్.కె.దుర్గ (క్యాతూరు)

## అనుభవం

"నీకు మా కంపెనీలో ఉద్యోగం కావాలని అంటున్నావుకదా. ఇదివరలో నీకు అమ్మకాల్లో అనుభవం ఏదైనా వుందా?"

"ఉంది సార్. నేను నా ఇంటిని అమ్మేసాను. నా భార్య నగలన్నీ అమ్మేసాను. ఇంట్లో విలువైన వస్తువులన్నీ అమ్మేశాను. ఇంతకంటే అమ్మకాల్లో అనుభవం ఏం కావాలి సార్!"

## చేప

"నువ్వు కూర వండడానికి ముందు చేపను బాగా కడిగావా?"


"లేదు అమ్మగారూ. అది పుట్టినప్పటి నుంచీ నీళ్లల్లో ఉందికదా? ఇంక కడగడం ఎందుకు?"

## శ్రద్ధ

"బంటీ! క్లాసులో పాఠాలు శ్రద్ధగా వింటున్నావా? బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి సుమా!"

"డాడీ! నువ్వలా చెప్పడం ఏమీ బాగా లేదు. నువ్వు ఆఫీసులో ఎలా పని చేస్తున్నావు, మీ బాస్ చెప్పినదంతా శ్రద్ధగా చేస్తున్నావా అని నేను ఎప్పుడైనా అడిగానా?"

-కె.నాగేశ్వరరావు (విజయవాడ)




మేడెక్కితే చాలు సముద్రం కనిపిస్తుంది. ఇంటి చుట్టూ రకరకాల చెట్లూ, మొక్కలూ.

ఆ సర్వెంట్ క్వార్టర్‌లోనే రాములమ్మ, భర్తా, ఇద్దరు పిల్లలూ వుంటారు.

రాములమ్మ భర్త కొండయ్య ఆ ఇంటి వాచ్ మెన్.

కొండయ్య ఆ ఇంటిలో మొక్కలకి గొప్పులు తవ్వడం, బజారు పని చేయడం, కారు కడగడం లాంటి పనులు చేస్తాడు.

రాములమ్మ ఆ ఇంటిలో అంట్లు తోమడం, బట్టలు ఉతకడం, ఇంటి పని అన్నీ చేస్తుంది. వారి అబ్బాయి సత్యంబాబుకి కేరేజి తీసుకెళ్తుంది స్కూల్‌కి.

రాములమ్మ వెళ్లాక సునీత అనుకుంది ఇది నాలుగు రోజుల నుండి జీతంలో అడ్వాన్స్ అడుగుతోంది.

తనే ఇవ్వలేదు. ఇలా ప్రతినెలా జీతం అంతా అడ్వాన్స్‌గా తీసుకుంటుంది. తీరా ఫస్ట్ తారీకు వచ్చేసరికి 'అమ్మగోరూ! మళ్లీ నెల్లో తెగ్గొట్టుకోండమ్మా. ఈ నెలలో శానా ఖరుసులున్నాయి' అంటుంది.

అందుకే ఇంక ఈ నెల నుండి అడ్వాన్స్ ఇవ్వనని చెప్పింది ఖచ్చితంగా.

అందుకే దాని ముఖం అలా వుంది. ఇంకెంత ఒక వారం తిరిగేసరికి పూర్తి జీతం ఇవ్వవచ్చు అనుకుంది.

అలా అనుకుని మనసు సరిపెట్టుకుంది సునీత.

★★★

కేరేజీ పట్టుకుని నడుస్తున్న రాములమ్మ మనసు దిగులుగా వుంది. అడుగులు నీరసంగా పడుతున్నాయి.

'ఈ అమ్మని నాలుగు రోజులకాడి నుండి ఓ యాభై రూపాయలు అడుగుతోంది ఇచ్చింది కాదు.

ఇదేమన్నా ధరమానికిస్తుందా? గొడ్డు చాకిరీ చేయించుకుంటుంది. తన డబ్బే అడిగితే ఏదో ధరమం చేసినట్టు వ రా ట్లా డ ు త ు ంది. ఛీ...ఛీ.. ఈ గొప్పింటోళ్లకు దయా దాక్షిణ్యాలుండవు. ఆళ్ల పిల్లల్ని ఎంత అపురూపంగా చూసుకుంటారు. కాకి పిల్ల కాకికి ముద్దు. ఈళ్లకి గాడిద చాకిరీ చేసి తన పిల్లకాయల్ని పస్తులుంచాలి కాబో లు. ముక్కు చీది కొంగుతో తుడుచుకుంది. రాములమ్మ మనసు తల్లడిల్లిపోతోంది. ఆ తల్లి మనసు పరిపరి విధాలుగా ఆలోచిస్తోంది. నిన్న రాత్రే బియ్యం నిండుకున్నాయి.

అమ్మగారిచ్చిన మిగిలిపోయిన రొట్టెలు నాలుగు, కొద్దిగా అన్నం పిల్లలకి, భర్తకి పెట్టింది. పిల్లల్ని స్కూలుకి పంపింది. రాములమ్మకి పెద్ద పెద్ద కోరికలు లేవు.

ఆమెకున్న అంతర్జాతీయ సమస్యల్లా పన్నెండు గంటలకి పిల్లలు స్కూలు నుండి వస్తారు.

వారి కడుపెలా నింపాలి? అని. రాత్రి తిండి లేదు ఆమెకు.

ఉదయం నుండి రెండు మూడు గ్లాసుల మంచినీళ్ళు త్రాగింది. వంట్లో చాలా నీరసంగా వుంది.

ఆమె మనసులో ఒకటే ప్రశ్న. ఒకటే కోరిక. ఒకటే వేడికోలు.

భగవంతుడా! నా పిల్లలు స్కూలు నుండి వచ్చేసరికి పిడికెడన్నా అన్నం పెట్టేలా చేయి తండ్రీ! పిల్లల్ని ఆకలితో ఉంచొద్దు.

ఆమె నడుస్తోంది. కేరేజీ బ్యాగు పట్టుకుని ఆలోచిస్తోంది.

ఎలా... ఎలా? ఈ నెల్లో అత్తకి సుస్తి చేసిందని ఉత్తరం వస్తే కొండయ్య జీతంలో ఓ వంద వుంచి అంతా మామకి పంపేసారు. తాము ఇక్కడ ఎలాగైనా బతగ్గలరు.

పాపం ఆ ఊర్లో వున్న ఆ ముసలి వాళ్లకెక్కడి నుండి వస్తాయి అనుకుని పెద్ద మనసుతో పంపించారు.

ఈ నెలంతా చాలా గడ్డుగా గడుస్తోంది. ఎలా... ఎలా!

★★★

"అమ్మగోరూ!" గట్టిగా అరుచుకుంటూ రెండేసి మెట్లకి ఒక్కో అడుగు చొప్పున మేడమీదకి వచ్చింది రాములమ్మ.

టీవీ సీరియల్‌లో నిమగ్నమైన సునీత తుళ్లి పడి లేచింది ఒక్క ఉదుటున.

రిమోట్‌తో టీవీ ఆపి "ఏమిటే ఏమైంది?" అంది కంగారుగా.

"అమ్మగారూ... మరేమో... అబ్బాయిగారి కేరేజీలో బొద్దింక అమ్మగారూ. అందుకని సత్యం బాబు అన్నం తినలేదు. అన్నమంతా ఒంపేసానమ్మా" అంది.

"అయ్యయ్యో ఎలా పడిందే?"

"అదేమోనమ్మా. కేరేజీ ఇప్పేసరికి గిన్నెలో బొద్దింక చచ్చుందమ్మగారూ. ఇంకా టైముందమ్మ. ఆలీసం చేయకుండా మరేదైనా ఇవ్వం

డమ్మా ఒట్టుకెళ్లాను. ఆ బాబు ఆకల్తో ఉన్నారు. తొందరగా ఇయ్యండమ్మా'' అంది గాబరాగా రాములమ్మ.

తన కొడుకే ఆకల్తో వున్నంత బాధపడిపో యింది రాములమ్మ.

'అయ్యో ఎంత పని అయింది. పిల్లాడు ప్రొద్దుట కూడా ఏమీ తినలేదు. ఆకలి లేదని ఉట్టి పాలు త్రాగి వెళ్లాడు' అనుకుంటూ సునీత గబ గబా క్రిందకి దిగి ఫ్రిజ్‌లో నుండి తీసి నాలుగు పెరుగ్గారెలూ, హాట్‌పేక్‌లోని పూరీలు తీసి వేరే కేరే జీలో కూర వేసి సర్ది ఇచ్చింది.

రాములమ్మ గుర్రంలా పరుగెత్తింది.

సునీత తల్లడిల్లిపోసాగింది. 'అయ్యో! కేరేజీ పంపాను కదా అని తను శుభ్రంగా భోజనం చేసింది.

ఏమీ అన్నం మిగలలేదు. వెర్రి నాగన్న. ప్రొద్దుట ఏమీ తినలేదు. రాములమ్మ వెళ్ళేసరికి టైము అయిపోదుకదా? ఎలా... ఎలా! పిల్లాడు సాయంత్రం వరకూ ఆకలితో మాడిపోతాడా? వంట గదిలో ఒకటీ రెండూ బొద్దింకలున్నాయి చూడాలి జాగ్రత్తగా.

అరగంట తరువాత రాములమ్మ రెండూ కేరే జీలు పట్టుకుని వచ్చింది.

సంతోషంగా చెప్పింది "అమ్మగోరూ! సత్యం బాబు తినేశారమ్మా. బెల్ అయింది. క్లాసులోనికి వెళ్లిపోయారు. హమ్మయ్య అందలేదేమో అనుకు న్నాను. ఫరవాలేదు. బాబుకి కేరేజీ అందింది'' ఆయాస పడుతూ తన ఆకలి తీరినంత సంతో షంగా.

సునీత అభిమానంగా చూసింది రాములమ్మ వైపు. దీనికెంత ప్రేమ తన కొడుకుపైన.

"పోనీలేవే. పాపం నీవల్ల పిల్లాడికి కేరేజీ అందింది. లేకపోతే వెర్రివెధవ ఆకలితో మాడి పోయి ఉండేవాడు'' అంటూ చిరునవ్వుతో "భలే పరిగెత్తావే మిల్కాసింగ్‌లా'' అంది.

ఆ తల్లి మనసు సంతోషంగా ఉంది బిడ్డ ఆకలి తీరిందని తెలిసి.

రాములమ్మవైపు తేరిపార చూసింది. మంచీ చెడులకు, మనో వికారాలకు విభిన్న స్థితులకు మూలకారణం ఆలోచనా విధానమే. సునీతలోని స్త్రీ మనస్సు మేల్కొంది.

"అదేమిటే రాములమ్మా. నీ మొహం అలా పీక్కుపోయింది. వంట్లో బావులేదా. ఇంతకీ డబ్బు లెందుకు అడిగావు?'' అంది సునీత.

రాములమ్మ ఇబ్బందిగా ముఖం పెట్టి నేల చూపులు చూస్తూ అంది-

"ఇంట్లో బియ్యం లేవమ్మగోరూ. పిల్లలకి అన్నం వండాలి.''

నొచ్చుకుంది సునీత.

"అరెరె. చెప్పలేదేం? మంచిదానివే ఇంకా డబ్బులెందుకో అనుకున్నాను. ఇంతకీ ఈ పూట వంట చేసావా లేదా?''

"లేదమ్మా. మీరిస్తే బియ్యం తెచ్చి చేస్తాను'' రాములమ్మ తల నేలకి వాలింది. "పిల్లలు ఇస్కూల్ నుంచి వచ్చారు'' అంది.

సునీత సున్నితంగా కసిరింది "అయ్యయ్యో... ఉండు'' అంటూ వంట గదిలోకి వెళ్లింది.

చేతిలో కారీ బేగులతో వచ్చింది.

"ఇదిగో స్వీట్స్, పూరీలు, అరటిపళ్ళు. ముందర ఇవి పిల్లలకి పెట్టి మీరు తినండి. ఇదిగో ఈ మూడు కేజీలు-బియ్యం పట్టుకెళ్ళు, ఈ డబ్బు కూడా వుంచు.

నీకు మరీ మొహమాటం. అసలు సంగతి చెప్పొద్దూ. పిల్లలూ, మీరూ పస్తులుంటారా? వెళ్ళు తొందరగా'' అంది సునీత.

తృప్తి కలిగినప్పుడే సంతోషం లభిస్తుంది.

రాములమ్మ కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. "అయ్యో ఎంత మంచి అమ్మగారు. నిష్కార ణంగా అమ్మగార్ని ఆడిపోసుకున్నాను. ఛీ...ఛీ... తనెంత తప్పుగా అరదం చేసుకుంది. ఎంత మంచి అమ్మగోరు'' సంతోషంగా అమ్మగారిచ్చిన పాకెట్లు పట్టుకుని ఔట్‌హౌస్‌లోకి వెళ్లింది రాము లమ్మ.

సునీత జగన్మాత ఫోటో ముందు నిల్చుని నమ స్కరించింది.


"తల్లీ! నా మూర్ఖపు ఆలోచనలతో ఆ పసివా ళ్లని ఆకలితో వుంచడమేకాక మరో తల్లి మనసు కష్టపెట్టాను. నన్ను క్షమించు తల్లీ. అందరూ నీ బిడ్డలే. ఏ బిడ్డనీ ఏ రోజూ ఆకలితో ఉంచకు తల్లీ'' అనుకుంది చెమ్మగిల్లిన కళ్లతో.

అదే సమయంలో రాములమ్మ వెంకటేశ్వరుని ఫోటోకి కళ్లనీళ్లతో దండం పెట్టింది.

"నా తప్పు కాయి తండ్రీ. ఒక తప్పు చేసాను. నా పిల్లల ఆకలి తీరిచేందుకు కేరేజీలో నేనే ఏసేను ఆ బొద్దింకను.

బొద్దింకని చూసి ఆ బాబు అన్నం తినలేదు. ఆ పురుగుని ఏరి పారేసి ఆ అన్నం నా పిల్లలకి పెట్టాను. నా పిల్లల ఆకలి తీర్చడానికే ఈ తప్పు పని చేసాను. నా పిల్లల కోసమే ఈ తప్పు చేసాను. నన్ను క్షమించు తండ్రీ!''

★



## మంచి ఫ్రెండ్స్

తారల చుట్టూ రూమర్లు ప్రదక్షిణాలు చేస్తుంటాయి. ఈషా డియోల్‌కి ఇప్పుడో ఫ్రెండ్ దొరికాడు. అతనితో ఆమె చెట్టాపట్టాలే సుకు తిరుగుతోందని వదంతులొస్తున్నాయి. అయితే ఇవి వదంతులు కావని తెలియవ చ్చింది. ఆమె ఇప్పుడు శాంటినో అనే అబ్బా యితో తిరుగుతోందట. ఇంతకీ ఈ శాంటినో ఎవరు? డినోమోరియా సోదరుడు. వీరిద్దరు కలిసి యాడ్స్, వీడియో ఆల్బమ్స్‌లో కనిపిస్తు న్నారు. ఈ సంగతే అడిగితే 'అవును మేమి ద్దరం మంచి ఫ్రెండ్స్. అన్నట్టు శాంటినో మమ్మీకి కూడా మంచి ఫ్రెండే' అంటోంది ఈషా. అన్నట్టు ఈ ఇద్దరూ డినో కొత్త రెస్టారెం ట్‌లో ఎక్కువగా కలుస్తున్నారట.

